కోడూరులో కొనసాగిన ప్రత్యేక పూజలు

1877 నాటి రాగినాణేలు లభ్యం

వార్త 2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 15, సెప్టెంబరు - 2024 | 8 పేజీలు

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాలి :కలెక్టర్ శివశంకర్

విశాలాంధ్ర-కడపకలెక్టరేట్ : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. శనివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా రాజీవ్ మార్గ్ వద్ద నుండి కోటిరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, కడప శాసనసభ్యులు మాధవి రెడ్డిలు సంయుక్తంగా జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు నిర్వహణను పురస్కరించుకొని ఈ ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు.మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలలో

2

విద్యార్థి, యువత ఉజ్వల భవిష్యత్తు మనందరి బాధ్యత

గంజాయి విక్రయాలపై డేగ కన్ను..
మెడికల్ షాప్ యాజమాన్యాలు సహకరించాలి
ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించకండి
జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఉద్బోధ

విశాలాంధ్ర-కడప : జిల్లాలో గంజాయి విక్రయాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దాడులు ముమ్మరంగా చేయడంతో గంజాయికి వ్యసనానికి అలవాటు పడ్డ యువత ఇతర ప్రత్యామ్నాయ మార్గాలలో భాగంగా మత్తు కలిగే మందుల కోసం మెడికల్ షాప్‌లకు వచ్చే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించవద్దని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు మెడికల్ షాప్ నిర్వాహకులకు సూచించారు.స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ వారికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ సమాజంలో మార్పు వచ్చిందని, మనం సమష్టిగా చర్యలు తీసుకొని డ్రగ్ రహిత సమాజంగా చేయాల్సిన తరుణం ఆసన్నమైందని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో యువతకు కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని ఎస్.పి తెలిపారు. సమస్యను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మెడికల్ షాప్ లకు వచ్చి మత్తు కలిగించే మందుల కోసం ఎవరైనా వస్తే అలాంటి వారి సమాచారాన్ని పోలీసు శాఖకు తెలియచేయాలని సూచించారు. వారిని తిరిగి మామూలు వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ తన వంతు కృషి చేస్తుందని ఎస్.పి వివరించారు. జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ జి.మాధవి మాట్లాడుతూ నార్కోటిక్స్ ను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. వైద్యులు వ్యాధి నయం చేసేందుకు ఉద్దేశించి వ్రాసిన ప్రిస్క్రిప్షన్ ఉన్న వారికి మాత్రమే మందులు విక్రయించాలని మెడికల్ షాప్ యజమానులకు సూచించారు. ప్రస్తుత సమాజంలో కొన్ని రకాల మందులను యువత దుర్వినియోగం చేసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్.ఎక్స్, ఎన్.ఆర్.ఎక్స్‌ల పేరిట వర్గీకరించి వైద్యులు సిఫారసు చేసే మందులను విక్రయించినపుడు ఎన్ని విక్రయించింది. తేదీ, స్టాంప్‌తో సహా రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. ప్రిస్క్రిప్షన్ తీసుకువచ్చినా టీనేజ్ వారికి

2

విజిలెన్స్ రాక సమాచారంతో అప్రమత్తం.!

సమాచారం మోనార్క్‌లకు ఇచ్చిందెవరు.?
అక్రమ రవాణాకు అడ్డుకట్ట ఎలా.?
క్రీడామైదానంలో టిప్పర్లు ఎందుకు ఉన్నట్లు.?

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అక్రమార్కులు ఖనిజ సంపదను దోచుకుంటున్న వైనం పతాక స్థాయికి చేరుకుంది. ఎర్రగుంట్ల ప్రాంతంలో కొనసాగుతున్న ఈ దందా వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించడంతో శనివారం ఉదయం 10 గంటలకు ఆగింది. తాత్కాలిక విరామం అనంతరం గత రెండు రోజుల క్రితం తిరిగి ప్రారంభమైన అక్రమ రవాణా విజిలెన్స్ అధికారులు వస్తున్నారన్న సమాచారంతో ఒక్కసారిగా ఈ వ్యవహారానికి బ్రేక్ పడింది. అయితే మోనార్క్‌లకు విజిలెన్స్ అధికారులు వస్తున్నారన్న సమాచారం ఇచ్చిందెవరో బోధపడడం లేదు. ప్రభుత్వ యంత్రాంగంలోనే అక్రమార్కులకు సహకరిస్తున్న వారుకూడా ఉన్నారన్న వాదన బలంగా ఉంది. ఫలితంగానే విజిలెన్స్ అధికారుల రాకను మోనార్క్‌లు ముందే పసిగట్టగలిగారని చెప్పవచ్చు. ఈ కారణంగానే శనివారం ఉదయం 10 గంటల వరకు కొనసాగిన రవాణా ఒక్కసారిగా నిలిచి

2

రేపు టీడీపీ కార్యాలయ ప్రారంభోత్సవానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా, యువజన ,క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం ప్రారంబోత్సవానికి హాజరు కానున్నట్లు టీడీపీ మండల యువ నాయకులు మాజీ ఎంపీటీసీ మదన్ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం నుంచే కార్యాలయ ఆవరణ మొత్తం అలంకరించారు. కార్యాలయ ప్రారంభోత్సవ అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బహిరంగ సభ ఏర్పాట్లను సి.ఐ. వెంకట కొండారెడ్డి, ఎస్.ఐ. రవీంద్ర బాబులు పరిశీలించారు. ఈ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తులో పాల్గొని గ్రామాల సమస్యలు మంత్రి రాం ప్రసాద్ రెడ్డికి తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సురేష్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, టీడీపీ నాయకులు ఆరీఫుల్లా, కొనంపేట సర్పంచ్ లక్ష్మీ నారాయణ, మాజీ ఎంపిటిసి గోవిందు వెంకటేష్, కావలి ఆంజనేయులు, సిద్ధక వెంకటరామిరెడ్డి, దేవానంద రెడ్డి, యాగంటి సుధీర్, విశ్వనాథ, మల్లికార్జున. నసురుద్దీన్, బషీర్, జయచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నీరు-చెట్టు బిల్లులకు మోక్షం..

విశాలాంధ్ర-రాయచోటి :గతంలో టీడీపీ హయంలో నీరు-చెట్టు కింద రైతులు చేపట్టిన పనుల పెండింగ్ బిల్లులకు ఎట్టకేలకు మోక్షం లభించింది.! తొలివిడతగా రెండు రోజుల్లో రూ.256 కోట్లు విడుదల చేయడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయిం చింది. ఈ మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో నీరు-చెట్టు పెండింగ్ బిల్లులపై జల వనరుల శాఖ అధికారులతో మంత్రులు నిమ్మల, పయ్యావుల కేశవ్ సమీక్షించారు. ఈ సమీక్షలో జల వనరుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వ రరావు, మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు వై.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వివరాలివీ.. 2014-19 మధ్య కాలంలో జల వనరుల శాఖ చేపట్టిన నీరు-చెట్టు కార్యక్రమం పనులను గత ప్రభుత్వం కక్షపూరితంగా పక్కన పెట్టేసింది. తమకు బిల్లులు చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాంటూ ఈ కార్యక్రమం కింద పనులు చేసిన రైతులు హైకోర్టును ఆశ్రయించారు. తక్షణమే బిల్లులు చెల్లించాలంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలనూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఖాతరు చేయలేదు. పైగా, ఈ పనులపై విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తున్నామని న్యాయస్థానానికి తెలియజేశారు. నీరు-చెటు కింద చేపట్టిన పనులకు అతీగతీ లేకపోవడంతో ఈ పనులు చేసిన చోట్ల పిచ్చి మొక్కలు, ముళ్లతుప్పలు మొలిచాయి. దీంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కొలతలు తీసుకునేందుకు సాధ్యమే కాలేదు. అయినప్పటికీ పనులు జరిగినట్లుగా ఆనవాళ్లు

2

బిల్లులకు మోక్షం..

(మొదటి పేజీ తరువాయి)

కనిపిస్తుండటంతో వాస్తవ కొలతలు తీసుకోవాలంటూ జలవనరుల శాఖేతర ఇంజనీరింగ్ అధికారు లను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కోరారు. అయితే ఈ కొలతలు తీసుకునేందుకు ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులు అంగీకరించలేదు. దీంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికలో అక్రమాలు జరిగినట్లుగా గుర్తించనప్పటికీ కొలతల్లో తేడాలున్నందున ఇంజనీరింగ్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలంటూ సూచించింది. ఈ నేపథ్యంలో తమకు బిల్లులు చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని హైకోర్టులను రైతులు కోరారు. అంతేగాకుండా గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయలేదంటూ కోర్టు ధిక్కరణ పిటీషన్‌ను వేశారు. దీనిపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. బిల్లులు చెల్లించకపోతే నాన్‌బెయిల్ వారెంట్‌ను జారీ చేస్తామంటూ జల వనరుల శాఖ ముఖ్యకార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. దీనిపై చర్యలు తీసుకునేలోగా ఎన్నికలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం విషయాన్ని మంత్రి నిమ్మల దృష్టికి రైతులు తీసుకువచ్చారు. ఈ క్రమంలో మంత్రుల శుక్రవారం నాటి సమావేశంలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల్లో తొలి విడతలో రూ.256 కోట్లను రెండు రోజుల్లో విడుదల చేయాలని ఆదేశించారు.

ఉజ్వల భవిష్యత్తు మనందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

ఎట్టి పరిస్థితిలో ఇవ్వకూడదన్నారు. యువత బాగున్నపుడే దేశ భవిత బాగుంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, యువత మేలుకోరి మనమందరం సమష్టిగా కృషి చేసినపుడే సాధ్యమవుతుందన్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరింటెండెంట్ డా. ఆర్. వెంకట రాముడు మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల శారీరకంగా, మానసికంగా కలిగే అనర్ధాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పెద్దవారికి అవిక్రమంగా ప్రాణాంతకంగా పరిణమిస్తాయన్నారు. జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.నరసింహా మూర్తి మాట్లాడుతూ జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు తమను భాగస్వామ్యులను చేస్తూ ఇలాంటి అవగాహన కార్యక్రమం నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. యువత మెడికల్ షాప్ లకు వచ్చి మందులను దుర్వినియోగం చేసే అవకాశం ఉందని అసోసియేషన్ వారిని అప్రమత్తం చేయడం సంతోషంగా ఉందన్నారు. నిబంధనల మేరకు నడుచుకునేలా రిటైల్ షాప్ నిర్వాహకులకు తెలియచేస్తామని, పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమం అనంతరం చికిత్సకు ఉద్దేశించిన మందుల దుర్వినియోగం కాకుండా మా వంతు కృషి చేస్తామని కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ వారు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.వి కృష్ణారావు, మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి రమాకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌లు యు.వెంకట కుమార్, హేమ కుమార్, డి.ఎన్.సి.సి బృందంలోని పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇరుకైన రోడ్లతో ట్రాఫిక్ కష్టాలు

విశాలాంధ్ర-రాయచోటి :జిల్లా కేంద్రంలోని రాయచోటి పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు పార్కింగ్‌కు అడ్డాగా మారిపోయాయి. రాయచోటి పట్టణం గ్రామపంచాయతీగా ఉన్న రోజుల్లో వేసిన రోడ్లే ప్రస్తుతం జిల్లా కేంద్రమైన అవే ఉండడం దారుణమని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. తద్వారా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాయచోటి పట్టణంలో రోడ్ల పైన ఇష్టానుసారంగా ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేస్తుండడం ప్రతిరోజు కళ్ళముందే కనిపిస్తూనే ఉంటుంది. అసలే వీరుకైన రోడ్లతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు పార్కింగ్ ఎక్కడ చేయాలో తెలియక సతమతమవుతున్నారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోలేదని ఆరోపణ బలంగా ఉన్నాయి. రాయచోటి బస్టాండ్ దగ్గరలో ఉన్న తాసిల్దార్ కార్యాలయం ఎదుట ద్విచక్ర వాహనాలు వందల సంఖ్యల వాహనాలు పార్కింగ్ చేయడం షరా మామూలు అయింది. తాసిల్దార్ కార్యాలయంలోకి లోపలికి వెళ్లే దారిని కూడా ద్విచక్ర వాహనాలు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు. బస్టాండ్ రోడ్డులో వాహనదారులు వెళ్లాలంటే పద్మవ్యూహములో వెళ్లినట్టు ఉంటుందని పట్టణవాసులు చెప్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేయడం పోలీసులకు కూడా తలనొప్పిగా మారింది. జగదాంబ సెంటర్, తానా సర్కిల్, గాలివీడు రోడ్,కంసల వీధి, చెక్ పోస్ట్ ప్రాంతాల్లో వాహనదారులు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాల్సివుంది.

కోడూరులో కొనసాగిన ప్రత్యేక పూజలు

1877 నాటి రాగినాణేలు లభ్యం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న శివాలయాన్ని పునఃనిర్మించే పనులలో భాగంగా శనివారం రెండవ రోజు కూడా జీర్ణోద్ధరణ పనులు కొనసాగాయి. ఆలయంలోని పగుళ్లు చీలిన శివాలయాన్ని పక్కకు తరలించారు. అలాగే విగ్నేశ్వరుడి ఇతర విగ్రహాలను పక్కకు తరలించే సమయంలో 1877 నాటి రాగి నాణేలు లభ్యం కావడం గమనార్హం. గోరంట్ల నుంచి ప్రత్యేక పూజల నిమిత్తం వచ్చిన వేద పండితులు రెండవ రోజు కూడా ప్రత్యేక పూజలను కొనసాగించారు. ఇక్కడి శిథిలాలను పక్కకు తరలించిన పిదప శుభ ముహూర్తం నాడు ఆలయాన్ని పునర్నిర్మించే పనులకు శ్రీకారం జరగనుంది. కార్యక్రమంలో చైర్మన్ మల్లు గోపాల్‌రెడ్డితో పాటు వ్యాపారవేత్త మల్లు మురళీధర్‌రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

విజిలెన్స్ రాక సమాచారంతో అప్రమత్తం.!

(మొదటి పేజీ తరువాయి)

పోయింది. ఓ వైపు ఖనిజ సంపద లూటీ జరుగుతున్నా ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కొరవడడంతో ఈ వ్యవహారం నిర్విఘ్నంగా కొనసాగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. బహిరంగంగా జాతీయ రహదారుల పైనే టిప్పర్లు అడ్డగోలుగా రవాణా చేస్తుంటే అరికట్టాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక అధికారుల రాక సమాచారాన్ని మాత్రం అక్రమార్కులకు చేరవేయడం వీరి పనితనానికి మచ్చుతునకగా పలువురు అభివర్ణిస్తున్నారు.

క్రీడామైదానంలో టిప్పర్లు ఎందుకు ఉన్నట్లు ?

స్థానిక ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో రెండు గ్రావెల్‌తో కూడిన టిప్పర్లు నిలిపి ఉన్న విషయాన్ని మైదానంలోకి వ్యాయామం కోసం వచ్చిన ప్రతి ఒక్కరు చూశారు. వాటిని లోనికి ఎలా అనుమతించారో ఎవరికీ తెలియదు. సహజంగా మైదానానికి సంబందించిన ప్రధాన ద్వారం ద్విచక్రవాహనాలు లోనికి వెళ్లేందుకు వీలు లేకుండా కేవలం మనుషులు మాత్రమే లోనికి ప్రవేశించేందుకు వీలుగా దారి కల్పించి ఉన్నారు. ఇక్కడి గేటు తాళాలు జడ్పీ పాఠశాల వాచ్‌మెన్ వద్ద, క్రీడామైదానంలోని ప్రాథమిక పాఠశాల నిర్వాహకుల వద్ద మాత్రమే ఉంటాయి. మరి ఈ టిప్పర్లు లోనికి ఎలా వెళ్లాయి, తిరిగి బయటకు ఎలా వచ్చాయో చెప్పేవారు లేరు. శనివారం ఉదయం వాకింగ్ కోసం మైదానంలోకి వచ్చిన వారికి టిప్పర్లు కనిపించకపోవడం గమనార్హం. మరి వీటిని లోనికి ఎవరు అనుమతించారు ? తిరిగి ఎవరు పంపించారో ? ప్రశ్నగానే మిగిలిపోయింది.

పార్కింగ్ ఎక్కడ..వాహనదారులకు టెన్షన్.!

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఎప్పుడు పరిష్కారం లభిస్తుందో అర్థం కాని పరిస్థితి. పార్కింగ్ ప్రదేశం చూపించకుండానే పోలీసులు వాహనదారులకు జరిమానాలు వేస్తుండడంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. గతంలో చాలా మంది పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి వెళ్ళిపోయారు తప్ప సమస్యలు మాత్రం తీర్చలేకపోయారు. దీనికితోడు పోలీసులే వాహన దారుల వాహనాలు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయంటూ జరిమానాలు విధిస్తున్నారు. జమ్మలమడుగు పట్టణంలో ట్రాఫిక్ సమస్య అత్యధికంగా పాత బస్టాండ్ నుండి సంజామల మోటు వరకు చాలా తీవ్రంగా ఉంటుంది. పాత బస్టాండ్ లో ఆర్టీసీ బస్సులతో పాటు తోపుడుబండ్ల సైతం రోడ్ల పైనే నిలిచి ఉంటాయి. దీంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువవుతుంది. తహసిల్దార్, సబ్ రిజిస్టర్, పోలీస్ స్టేషన్‌కు పనులపై వస్తున్న వాహనదారులు తమ వాహనాలను ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చాలా మంది పోలీస్ స్టేషన్ కు వెళ్లే రహదారిలో వాహనాలు పెడుతుండడంతో పోలీసులు తమ వాహనాలకు అడ్డంగా ఉన్నాయంటూ వాహనాలకు జరిమానాలు విధిస్తున్నారు. అయితే తాహ సిల్దార్, సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు వాహనాలు తమ కార్యాలయం లోపలికి రాకుండా ఏకంగా సరిహద్దులు నిర్ణయించుకుని బండలు పాతేశారు.

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

"స్వచ్ఛతా హీ సేవా"కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం 15 రోజులపాటు జరగనున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్ర మాలు ఎలాంటి అలసత్వం లేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై మానవహారాలు, స్వచ్ఛతా పరుగు, ర్యాలీ, మారథాన్ రన్, వర్క్ షాపులు, మొదలగు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బహిరంగ స్థలాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ పాటించి శ్రమదానం నిర్వహించి పరిశుభ్రం చేయాలన్నారు. ప్రజా ప్రతి నిధులను, ప్రముఖులను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛతా హి సేవ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.స్వచ్ఛతా హి సేవ నిర్వహణలో ప్రజలు, విద్యార్థుల భాగస్వామ్యం ఉండాలన్నారు. సఫాయి మిత్రా సురక్ష కింద సఫాయి కర్మచారు లకు సేఫ్టీ పరికరాలు అందించడం, ఆరోగ్య సదస్సులు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే ఆ రోజు నుండి సఫారీ కర్మచారులు, గ్రీన్ అంబాసిడర్స్ వారికి ప్రతిరోజు చేయవలసిన యాక్షన్ ప్లాన్ షెడ్యూల్ ను ఇవ్వడం జరిగిందని ఆ ప్రకారం డంప్ క్లీనింగ్, స్ట్రీట్ క్లీనింగ్ చేయాలని అన్నారు. స్ట్రీట్ వెండర్స్ కి డంప్ ఏ విధంగా తొలగించాలని అవగాహన కల్పించడం, టూరిజం స్పాట్, పబ్లిక్ ప్లేసెస్, పబ్లిక్ పార్క్ ఏఏ రోజుల్లో చేయాలని అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రీన్ అంబాసిడర్స్ కు పూర్తి అవగాహన కల్పించడం శిక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. మెడికల్ క్యాంపు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం సందర్భంగా ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడం జరుగుతుందని జిల్లావ్యాప్తంగా మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను వేయడం జరిగిందన్నారు. అలాగే అర్బన్ పరిధి నందు మున్సిపల్ కమిషనర్ ఉంటారని అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయితే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. వ్యక్తిగత బాధ్యతగా నిర్వహించి అందరూ కూడా చేయి చేయి కలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భవిష్యత్ తరాల వారికి ఒక ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాలని అన్నారు. కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి మాట్లాడుతూ అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే అందరికీ అవగాహన చేయాలని చెప్పారు. మన ఇంటి పరిసరాలు, వీధులు, మన నగరం పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి పనిచేయాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం కోటిరెడ్డి సర్కిల్ వద్ద స్వచ్ఛతాహి సేవ కార్యక్రమ సందర్భంగా మానవహారం చేశారు. స్వచ్ భారత్ సేవ ప్రతిజ్ఞ చేశారు.

బుగ్గ వంకను పరిశీలించిన కలెక్టర్

పట్టణం గుండా వెళ్తున్న బుగ్గ వంకను సుందరీకరిస్తామని కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. శుక్రవారం ర్యాలీ ముగిసిన అనంతరం స్థానిక నాగరాజు పేట నారాయణ కాలేజీకి సమీపంలో ఉన్న బుగ్గ వంక బ్రిడ్జి నుండి వంకను పరిశీలించారు. ఆ ప్రాంతం అంతా ఆయన కలియతిరిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్లో ఆపరేషన్ బుగ్గ వంక పేరుతో బుగ్గ వంకను ఆధునికరిస్తామన్నారు. అందులో ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి నీరు సాఫీగా వెళ్లేటట్లు చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర, డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్,డిపివో ప్రభాకర్ రెడ్డి, జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, నేతలు గోవర్ధన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ రంగనాథుని కళ్యాణం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో శనివారం స్వామివారి నూలు పూజ ఉత్సవాలలో భాగంగా శ్రీరంగనాథ శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణ ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని ఆలయ ఈవో కొట్టే వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు నగరి కుమార్ రాజసింహ, ఫణి,శశిధర్, తదితరుల పాల్గొ నగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చల్లా వంశీయుల ఆధ్వర్యంలో వారి సహాయ సహకారాలతో చల్లా చంద్రశేఖర్,ఆదిలక్ష్మి దంపతులు కూనమనేని వెంకటరత్నం, సంగీత దంపతులు, చల్లా కృష్ణమూర్తి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని కళ్యాణాన్ని జరిపించారు. అంతకు మునుపు శ్రీ రంగనాథ స్వామి వారికి ఉదయం అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి కూడా నిర్వహించారు. గజవాహనంపై అందంగా ముస్తాబు చేసి స్వామి వారిని తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ సుదీకర్ రెడ్డి ఈవో వెంకట రమణ, మాజీ చైర్మన్ ఓనిడా సుబ్బారెడ్డి శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి వెంకట నాగేంద్రప్రసాద్ , ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కాంబోజి మల్లికార్జున, రాంరెడ్డి తదితరులు, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైకాపా నాయకులు హాల్ గంగాధర్ ,చంద్రమౌళి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ,శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, ఆర్యవైశ్య యువజన నాయకులు మేడం దినేష్ కుమార్ గుప్తా ,రంగా గుప్తా , నరసింహ గుప్తా ,పులివెందుల డిప్యూటీ సర్వేయర్ ఇన్స్పెక్టర్ నాగరాజు, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లం రంగనాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో పలు ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి,విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్రరెడ్డిలు ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ రెండో శనివారం సెలవు అయినప్పటికీ ప్రభుత్వా నిబంధనలు విరుద్ధంగా స్కూలు నడపడం ఏమిటన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు విరామం లేకుండా పనిచేస్తున్నారని జవాబు పత్రాల మూల్యాంకనం, ఇతర పనులు ఇంటివద్ద కూడా చేస్తారని పేర్కొన్నారు. అధిక సిలబస్, హోం వర్క్ విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండో శనివారం సెలవును ప్రకటించాలని కోరారు ఈ కార్యక్రమంలో వైసీపి విద్యార్థి బావ నాయకులు పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు తులసిరెడ్డి లేఖ

విశాలాంధ్ర-వేంపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, పంచాయితీరాజ్, గ్రామీనాభివృద్ధి, అటవీ, సైన్సు అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ కు రైల్వే మార్గం గురించి రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి శనివారం లేఖ రాశారు. కడప - రాజంపేట - రేణిగుంట జాతీయ రహదారి - అటవీ అనుమతుల గురించి.లేఖలో వివరించారు. కడప - రాజంపేట - కోడూరు - రేణిగుంట జాతీయ రహదారి అతి ప్రధానమైన రహదారి.నిరంతరం రద్దీగా వుంటుంది.చెన్నై - ముంబై మహానగరాలను అనుసంధానం చేసే రహదారి.కేంద్ర ప్రభుత్వం రు 2254 కోట్లతో 122 కిలోమీటర్ల పొడవుతో4 వరుసల రహదారిని మంజూరు చేసింది.2023 అక్టోబర్ లో టెండర్ పూర్తయింది.లక్ష్మీ ఇన్ ఫ్రా సంస్థ టెండర్ దక్కించుకుంది.11 నెలలైనా పనులు మొదలు పెట్టలేదు.100 హెక్టార్ల అటవీ భూమికి సంబంధించి అనుమతి రాని కారణంగా పనులు మొదలు పెట్టలేదు. తమరు జోక్యం చేసుకుని సంబధిత అధికారులతో చర్చించి అటవీ అనుమతులు తెప్పించి త్వరగా జాతీయ రహదారి పనులు మొదలు పెట్టాలని లేఖలో ఆయన విజ్ఞప్తి చేశారు.

రాహుల్ వ్యాఖ్యలు దేశ ప్రతిష్టకు భంగం..పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: వాషింగ్టన్ లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా ఉన్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. శనివారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసే సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా వాషింగ్టన్ లో పర్యటిస్తున్న విపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ దేశ సమగ్రతకు సమైక్యతకు దేశ ప్రతిష్ట కు భంగం కలిగే విధంగా విధంగా మాట్లాడటం చాలా విచార కరమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి వివి. రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్ర, బిజెపి నాయకులు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో

అభివృద్ధి అంటే నిరూపిస్తాం :గాజుల ఖాదర్ బాషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి అంటే ఎంతో ప్రజలకు చూపిస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల చిన్నచిన్న సమస్యలు పరిష్కారానికి గత పాలకులకు సంవత్సరాలు పట్టేది. రాబోవు నాలుగేళ్లలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుంది. అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు. వైసీపీ హయాంలో ప్రజలకు సరిగా ఏ విషయంలోనూ పట్టించుకోలేదన్నారు చిన్నచిన్న కారణాలతో, ప్రజలు ఎదుర్కొంటున్న పెద్ద సమస్యలను పరిష్కరించేందుకు గత పాలకులకు తీరిక లేకుండా పోయింది.డ్రైన్లలో సిల్టు తొలగించడంతో వర్షాలు వచ్చినవిజయవాడలో రోడ్లపై నీరు నిలవకుండా.... కాలువల్లో తూడు, కాడ తొలగించడంతో వరదలు వచ్చిన వేలాది ఎకరాలు మునగకుండా చర్యలు చంద్రబాబు నాయుడు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దుర్మార్గుడు జగన్ బడి నుంచి గుడివరకు అన్ని తాకట్టు పెట్టి రాబోవు 15ఏళ్లలో వచ్చే ఆదాయంపై కూడా అప్పు చేశారు. కల్కి సినిమా విలన్ మాదిరి రాష్ట్రంలోని సహజ వనరులన్నీ వైకాపా నేతలు దోచుకున్నారన్నారు. ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చంద్రబాబు నాయుడు తీసుకుంటున్నారని తెలిపారు. ఇచ్చిన మాట మేరకు 100రోజుల్లోనే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతున్న ఏకైకనాయకుడు చంద్రబాబు నాయుడు అని చెప్పారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంజద్అలీఖాన్, చిన్న మండెం మండల నాయకుడు రాజు నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తులసి రెడ్డికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-వేంపల్లి: పీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి గా నియమించబడిన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు తులసి రెడ్డికి అభినందనలు తెలిపారు.కడప నగరానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలా ఉద్దీన్, మహిళా కాంగ్రెస్ కడప జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్యామలమ్మ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు శాంతయ్య, పులివెందుల కాంగ్రెస్ నాయకులు తిరుపాల్ రెడ్డి, రమేష్, శివ, చక్రాయపేట మండలం కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, తొండూరు మండల నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, గంగ రాజు తదితరులు శనివారం వేంపల్లిలో తులసి రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేటందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని తులసి రెడ్డి వారికి వివరించారు.

కార్తికేయ నగర్ గణనాథుడి లడ్డు వేలం లక్ష 15 వేలు

విశాలాంధ్ర-సుండుపల్లి : మండల కేంద్రంలోని కార్తికేయ నగర్‌లో గణ నాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ప్రతిరోజు అన్నదానం ఏర్పాటు చేశారు. కమిటీ నిర్వాహకులు జయరాం,రాజాలు భక్తిశ్రద్ధలతో కాణిపాక వినాయక స్వామి లడ్డూను తెచ్చి వేలంపాట సందర్భంగా ఆర్కెస్ట్రాను ఏర్పాటు చేసి ప్రత్యేక గీతాలతో భక్తులను అందించారు, అనంతరం వేలంపాటను నిర్వహించారు. మండలంలో ఎన్నడూ లేని విధంగా రూ.లక్ష 15,వేలుకు కోయల చంద్ర పెద్ద కుమారుడు మదికారి జయరాం దంపతులు కార్తికేయ నగర్ లో లడ్డు వేలం పాట పాడి దేవుని ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారుఈ కార్యక్రమంలో హరినాథ్ రెడ్డి,కొయల చంద్ర,ఒంటేరు రాజ, జనార్ధన్ అచ్చుల రామ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.08లక్షలు పలికిన వినాయక లడ్డు

విశాలాంధ్ర-వేంపల్లి: పులి వెందుల పట్టణంలోని మారుతి హాల్ రోడ్డులో వెలసిన ఏకలవ్య వినాయక అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాటలో రూ.1,08,000 అమ్మకాపల్లి చెందిన పూజారి హర్ష వర్ధన్ రెడ్డి, కమతం మహీధర్..అనే వ్యక్తులు లడ్డు కైవసం చేసుకున్నారు.ఈ కార్య క్రమం కార్యనిర్వహకులు, కమిటీ సభ్యులు పెనుగొండ తరుణ్ చిన్న పెనుగొండ అరుణ్ కుమార్, కాకి వీరాంజనేయులు,నవీన్, మహేంద్ర, మహమ్మద్, సన్నీ, అత్తు, వంశీ, కార్తీక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కట్టెల ట్రాక్టర్ బోల్తా..తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-గాలివీడు: ప్రమాదవశాత్తు కట్టెల ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. శనివారం సాయంకాలం గాలివీడు నుండి మదనపల్లెకు వెళ్లే మార్గంలో గేటు నాలుగురోడ్ల కూడలివద్ద మలుపు తిరిగే క్రమంలో అధిక లోడ్ కలిగిన కట్టెల ట్రాక్టర్ ఓవైపు ఒరిగిపోవడంతో వెనుక టైర్లు గాలిలో తేలుతూ బోల్తాపడింది.

ఏఐహెచ్‌ఆర్‌పి చైర్మన్‌గా ఆక్రమ్

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్ర ప్రదేశ్ హెల్త్అండ్ ఎడ్యుకేషన్ కు సంబంధించి ఏఐహెచ్ఆర్సి (ఆలిండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్) ఏఐహెచ్ఆర్సి కౌన్సిలర్రాష్ట్ర చైర్మన్‌గా పులివెందులకు చెందిన ఎస్‌కె ఎమ్‌డి అక్రమ్ నియమితులయ్యారు. నేషనల్ చైర్మన్ సిరాజుద్దీన్, సోదరుడు హనీఫ్‌ల సమకారంతో అక్రమ్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఇందు తనపై ఎంతో నమ్మకంతో చైర్మన్ పదవి అప్పగించినందుకు తన వంతు ప్రజల పక్షాన పోరాడుతానని అక్రమ్ ఈ సందర్భంగా వెల్లడించారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

బాలుర వసతిగృహంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



విశాలాంధ్ర-తొండూరు: స్థానిక బాలుర వసతిగృహంలో శనివారం విద్యార్థులకు సోషియల్ వెల్ఫేర్ అధికారి ఫరూక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య పాల్గొన్నారు.అనంతరం హాస్టల్‌లో అందించే భోజనం, వంటలను హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త పుల్లమ్మ,ఆశా కార్యకర్త కుమారి హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం పరబ్రహ్మ స్వరూపం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నం పరబ్రహ్మ స్వరూపం... అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. వినాయకుని వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం రాయచోటీ పట్టణం రామాపురంలోని నాలుగు కులాయిలు దగ్గర, రామపురంలోని అక్షర స్కూల్ దగ్గర వినాయక విగ్రహాల వద్ద ఉత్సవ కమిటీ ఆహ్వానించింది.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సర్దుబాటు ఉపాధ్యాయుల ఇబ్బందులు తొలగించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత తీర్చుటకు ఇటీవల విద్యాశాఖ చేపట్టిన తాత్కాలిక పని సర్దుబాటు ప్రక్రియలో కొంత మంది ఉపాధ్యాయులను సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడం వలన కుటుంబ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రస్తుతం పనిచేస్తున్న స్థానిక మండలం లేదా సమీప మండలాల్లో విధులు కేటాయించాలని అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ రాజేంద్రననకు శనివారం వారి చాంబర్లో కలిసి వినతి పత్రం సమర్పించినట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల యుటిఎఫ్ నాయకులు శ్యాంసుందర్, గుర్రంకొండ ంమండల నాయకులు రవి నాయక్ పాల్గొన్నారు.

నిరంతరం గ్రామాలలో వైద్య సేవలు - డా.దీపిక

విశాలాంధ్ర-జమ్మలమడుగు : మండలంలోని మోరగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 11 విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్. దీపిక పేర్కొన్నారు.శనివారం గూడం చెరువు, గండికోట గ్రామాలను నందు హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.దీపిక మాట్లాడుతూ 11 గ్రామాలలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు క్లినిక్‌లు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి వైద్యసేవలను అందిస్తామని తెలిపారు. జ్వరం ఉన్నవారికి అవసరమైన రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్లినిక్‌లలో 13 రకాల పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి నాగరాజు గౌరిగనూరు గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ జరిగే ఫ్రైడే - డ్రై డే, ఫీవర్ సర్వే గురించి తగు సూచనలు చేశారు. ఇప్పటికే మండలంలోని ప్రతి పంచాయతీ సెక్రెటరీ కి వ్యాధులకు ప్రబలకుండా శానిటేషన్ చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ద్వారా తెలిపారు.

ప్రతి రైతు ఈ పంట, ఈ కేవైసీ నమోదు చేసుకోండి

బద్వేల్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు

విశాలాంధ్ర- సిద్ధవటం : మండల కేంద్రమైన సిద్ధవటం వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రతి రైతు ఈ పంట పీకేవైసీ నమోదు ఈనెల 15 తేదీ లోపల నమోదు చేసుకోవాలని మీ అందుబాటులో ఉన్న రైతు సేవ కేంద్రంలో మా సిబ్బందితో కలిసి ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలన్నారు. తదుపరి ప్రభుత్వం ఈ పంట నమోదుకు గడువు పెంచిన ఎడల తెలియజేస్తామని ఆయన అన్నారు. బద్వేల్ డివిజనల్ పరిధిలో అట్లూరు గోపవరం సిద్ధవటం బద్వేల్ ఈ నాలుగు మండలాల రైతులు 5,300 ఎకరాలలో వరి పంట ఎక్కువగా పండిస్తున్నారని ప్రతి రైతు ప్రభుత్వ స్కీమ్స్ లబ్ధి పొందాలంటే ఈ పంట ఈ కేవైసీ నమోదు రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి రైతు సేవ సహాయకులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో వినాయక స్వామి లడ్డు ప్రసాదం, కలశం

- వేలంలో 17 లక్షలు పలికిన వినాయక లడ్డు

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డులోని ఎంఎస్ఆర్ కాలనీ వినాయకుడి లడ్డు ప్రసాదం శనివారం వేలం పాట నిర్వహించగా మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జున ఆచారి దక్కించుకున్నారు. లడ్డు 23 కిలోలు రూ.17 లక్షలు, కలశం రూ.2.40 లక్షలు వేలం పాటలో దక్కించుకున్నారు. రాయలసీమ జిల్లాలలో ఇప్పటివరకు ఇంత ధర పలికిన లడ్డు ఇదే కావచ్చు. రికార్డు స్థాయిలో నాగార్జున ఆచారిని లడ్డు ప్రసాదాన్ని దక్కించుకోవడం విశేషం. ఆదివారం ఉదయం కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఉరేగింపుగా నాగార్జున ఆచారిని ఇంటి వరకు సాగనంపే కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేలం పాటలో కలశం, స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న మట్లి సర్పంచ్ నాగార్జున ఆచారికి టిడిపి నేత మడితాటి శ్రీనివాసులు రెడ్డి, కమిటీ నిర్వాహకులు దుశ్శాలవలతో సన్మానించారు.

పొలం పిలుస్తోంది... రా... రైతుల వద్దకే అధికార యంత్రాంగం..

విశాలాంధ్ర-రాయచోటి : అనావృష్టి అతివృష్టితో ఏటా పంటను అన్నదాత నష్టపోతూనే ఉన్నారు. సరైన సూచనలు లేక అధిక పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా చితికి పోతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగంలో గత ప్రభుత్వ లోపాలు సవరిస్తూ నిర్లక్ష్యాన్ని సరిదిద్దుతూ ప్రభుత్వం పొలం పిలుస్తుంది పేరుతో రైతు ముందుకు వస్తుంది. శాస్త్రవేత్తలు వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్య ఉద్యాన పట్టు పరిశ్రమ సేంద్రియ మార్కెటింగ్ అధికారులు పొలం బాట పట్టాలని నిర్దేశించింది.వీరంతా అన్నదాతను కలిసి సాగు కష్టాలు తెలుసుకోవడమే కాక దిగుబడి పరిస్థితులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఖరీఫ్ రబీ సీజన్లలో చెరో నాలుగు నెలలు ఈ కార్యక్రమం కొనసాగేలా ప్రణాళిక రూపొందించారు.వారంలో ప్రతి మంగళ బుధవారాల్లో నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చారు.

అధికారులు ఏం చేస్తారంటే....: పెట్టుబడి తగ్గించి ఆదాయం పెంచడమే లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా నిధులు కేటాయింపు ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టింది. పంట దిగుబడి తగ్గడానికి కారణాలు విశ్లేషించడం సూక్ష్మ పోషకాల లోపాన్ని గుర్తించి భూసారం పెంచే సూచనలు చేయడం భూసార కార్డులు పంపిణీ తుంపర బిందు సేద్యం దిశగా ప్రోత్సహించడం చేస్తారు. కవులు రైతులకు గుర్తింపు కార్డుల జారీ రైతు మిత్ర సంఘాల ఏర్పాటు, వ్యవసాయ సంఘాల ద్వారా రుణాల మంజూరు ప్రకృతి సేద్యాన్ని అని ప్రోత్సహిం చడం రసాయన ఎరువుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పిస్తున్నారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న 14 శాఖల సేవలు వినియోగించుకోవాలని ప్రజా ప్రతినిధులను ఇందులో భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కొత్త విధానంతో మేలు....: గతంలో రైతులకు పంట దిగుబడి అందించేలా పలు పథకాల అమలు చేసినప్పటికీ సక్రమంగా నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపకపోవడం కారణంగా రైతులకు నష్టం మిగిలింది. ప్రస్తుత ప్రభుత్వంలో మేలు జరిగేలా పగడ్బందీగా కార్యక్రమాలు అమలు దిశగా ఇందుకోసం నిధులు కేటాయించింది ప్రతి శాఖాధికారి పంట పరిశీలనతో పాటు గుర్తిస్తారు. రైతుల వద్ద సేకరిం చిన వివ రాలు రాష్ట్ర స్థాయి అధికారులు పరిశీలిస్తారు. రైతులకు మేలు కలుగుతుంది.

సద్వినియోగం చేసుకోవాలి : పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు ఉపయుక్తంగా ఉంటుంది. పెట్టుబడులు తగ్గించి దిగుబడులు పెంచేందుకు తోడ్పడుతుంది. ఆధునిక సేద్యంపై ఏ విధంగా అడుగులు వేయాలో తెలుస్తుంది వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులంతా ఇందులో పాల్గొంటారు. అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు కోరుతున్నారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడి చిత్రపటానికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ఎక్సైజ్, ప్రోహిషన్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎక్సైజ్ స్టేషన్లో అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ సూపర్నెంట్ శ్రీనివాసులు తమ సిబ్బందితో కలసి శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో ఎక్సైజ్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ను రెండుగా విడదీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రోభిషన్, ఎక్సైజ్ ఏకీకృతం చేసినందుకు చద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాష్ట్రంలో ప్రొబేషన్ కమిటీ ఆదేశాల మేరకూ అన్ని ఎక్సైజ్ శాఖ కార్యాలయాలల్లో చంద్రబాబునాయుడుకి పాలభిషేకం చేశారని సూపర్నెంట్ శ్రీనివాసులు తెలిపారు. ఇక నుంచి ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ చంద్రశేఖరనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలపై ప్రభుత్వం పునరాలోచించాలి

విశాలాంధ్ర- పోరు మామిళ్ల రూరల్ : రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలపై సీఎం చంద్రబాబు ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకోకుండా ప్రైవేటీకరిస్తే తమ పార్టీ పరంగా ఉద్యమిస్తామని ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి హెచ్చరించారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను రాష్ట్ర ప్రభుత్వం దూరం చేస్తూ వారికి తీరని అన్యాయం చేస్తోందిని మండిపడ్డారు. పోరుమామిళ్ల వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో నాయకులతో చర్చించుతూ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. వైద్య విద్యను విద్యార్థులకు మరింత చేరువ చేసేందుకు వైఎస్ జగన్ ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టి అందులో ఐదు కాలేజీలను గత ఏడాది ప్రారంభించారని. ఈ విద్యా సంవత్సరంలో మరో ఐదు కాలేజీల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేట్ జపం చేస్తూ వాటితో పాటు మిగిలిన వాటికీ మంగళం పాడుతోందని విమర్శించారు. కొత్త మెడికల్ కాలేజీలను మొత్తం ప్రైవేటు పరం చేసేందుకే ఆయన ప్రణాళికలు రచిస్తున్నారని ఆక్షేపించారు. అందుకే నిర్మాణాలను ఆపేయడంతో పాటు పులివెందుల మెడికల్ కాలేజీకు మంజూరైన 50 సీట్లూ వద్దంటూ లేఖ రాశారన్నారు. ఇంక నేరస్తుడితో రాజకీయామా అంటూ జగన్‌ను ఉద్దేశిస్తూ సీఎం చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో చంద్రబాబును మించిన నేరస్తుడు లేడన్నారు. వరద సహాయ చర్యలు విషయంలో సీఎం ఘోరంగా విఫలమయ్యాడని.దీన్నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఆయన డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.

సమాజ జ్ఞానాన్ని పొందాలి : లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విద్యార్థులకు పుస్తక జ్ఞానమే కాకుండా సమాజ జ్ఞానం అవసరం. చదువుతోపాటు సహపాఠ్యేతర కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లోకాయుక్త ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థి జస్టిస్ పి. లక్ష్మణ్ రెడ్డి అన్నారు. కడప గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల 75 వసంతాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా నిర్వహించిన ప్లాటినం జూబ్లీ ఉత్సవాల ముగింపు సభ శనివారం సాయంత్రం కళాశాల ప్రధానాచార్యులు డా. జి.రవీంద్రనాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ పి. లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాలలో పీయూసీ, డిగ్రీ చదివాను, విద్యార్థి యూనియన్ చైర్మన్గా క్రియాశీలకంగా వ్యవహరించాను. ఆరోజుల్లో నాయకత్వపు లక్షణాలు మా అధ్యాపకులే మాకు అలవర్చారు. సమాజంలో జరిగే సంఘటనలపై కూడా ఆరోజుల్లో స్పందించాం. నా ఎదుగుదలలో మా గురువుల పాత్ర చాలా గొప్పది. చాలా కాలం తరవాత చదివిన కళాశాలకు రావడం పెద్ద అనుభూతినిచ్చింది. పాత మిత్రులను కలవడానికి అవకాశం కల్పించిన ప్లాటినం జూబ్లి పూర్వ విద్యార్థుల ప్రతినిధులకు అభినందనలు. ప్లాటినం జూబ్లి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రనాథ్ కృషిని ప్రశంసించారు. యోగివేమన విశ్వవిద్యా లయం ఆచార్య కె. కృష్ణారెడ్డి రాయలసీమ లాంటి కరవు సీమలో ఈ కళాశాల ఎంతో మంది విద్యార్థులను గొప్ప గొప్ప స్థాయికి ఈ కళాశాల పంపిందంటే ఆనాటి గురువుల అంకితభావం, క్రమశిక్షణ గొప్పదన్నారు. కళాశాల ప్రధానాచార్యులు డా. జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ రెండు రోజుల ఉత్సవాలు, దాని వెనుక కృషిని, పూర్వ విద్యార్థుల స్పందన గురించి సభ దృష్టికి తెచ్చారు. ఆర్ట్స్ కళాశాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాల సమన్వయకర్త ఆచా ర్య రాజశేఖర్రెడ్డి మాట్లాడు ఇంత గొప్ప స్థాయిలో దేశంలోని పలు రాష్ట్రాల మూలల నుంచి పూర్వ విద్యార్థులు హాజరు కావడం, కార్యక్రమాలను విజయవంతం చేయడం, నేటి విద్యార్థులకు, కళాశాలకు చేయూత ప్రకటించడం ప్రశంసనీయమన్నారు. రాయల సీమ పాఠశాలల అధిపతి కొండారెడ్డి, రిటైర్డు ప్రిన్సిపల్ సుబ్బిరెడ్డి, ద్రవిడియన్ యూనివర్శిటీ ఆచార్యులు కరీముల్లా, లయన్ కె. చిన్న పరెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జనార్ధన్రెడ్డి, మైన్స్ ఓనరు నారాయణరెడ్డి ఆర్ట్స్ కళాశాల విద్యార్థిగా ఉన్నప్పటి తన అనుభవా లను పంచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల తరఫున లోకాయుక్త జస్టిస్ లక్ష్మణ్ రెడ్డిని, వైవీయూ వీసీ ఆచార్య కృష్ణారెడ్డిని ఇతరా అతిథులను ఘనంగా సత్కరించారు.



వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-బద్వేలు : వ్యవసాయం పై ప్రతి రైతు అవగాహనను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏడిఏ డాక్టర్ మర్రిపాటి నాగరాజ అన్నారు. డివిజన్ పరిధిలోని సిద్ధవటం మండల వ్యవసాయధికారి కార్యాలయమంలో శనివారం 10 మంది రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులకు శిక్షణ, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు ప్రక్రియ కు నేడే చివరి తేదీ అన్నారు. రైతు ఈ కేవైశి తప్పనిసరి. లేకుంటే ఈ పంట నమోదు ప్రక్రియ పూర్తి కాదు..కావున రైతు లు సమీప రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు ను తక్షణం సంప్రదించాలన్నారు. లేదంటే ప్రభుత్వ పతకాలు వర్తించవు.అలాగే చీడ పీడలు ఉధృతి, లక్షణాలు (క్రాప్ లైఫ్ సిస్టమ్) అనే ఆప్ లో క్యాప్చర్ చేసి సర్వర్ కు పంపాలని కోరారు. పంట కోత ప్రయోగాలూ సకాలంలో శాస్త్రీయంగా నిర్వహించాలి. బీడు భూముల సాగుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. సదరు సిబ్బందితో కనీసం వారానికి ఒకసారి సమీక్షించాలి. అవసరమైన ఎరువులు అందుబాటులో వుంచుతారు.రైతులు పాడిపంటలు మాసపత్రిక కు సం.నికి రు.300 చెల్లించేలా చూసి సబ్స్క్రయిబ్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి కే రమేష్ రెడ్డి,10 రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

దోమ కాటుతో అనారోగ్యం బారిన విద్యార్థులు : ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో ఉన్న వెంకటేశ్వర ప్రైవేట్ హై స్కూల్ వెనుక భాగంగా పోరుమామిళ్ల నుంచి రంగసముద్రం చెరువుకు పోయే 993 సర్వేనెంబర్ గల పంట కాలువను కొందరు వ్యక్తులు కబ్జా చేసికాలువ ను పూడ్చివేయడం జరిగిందని శనివారం ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. పూర్వం వల్ల పోరుమామిళ్ల మండలంలోని పెద్ద చెరువు నుండి రంగసముద్రం చెరువుకు కొన్ని తరాల నుండి పంట కాలువ ఏర్పాటు చేశారని పంట కాలువను కొందరు వ్యక్తులు రియల్ ఎస్టేట్ కోసం కబ్జా చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లు నిలువ ఉండడంతో పక్కనే ఉన్న వెంకటేశ్వర హైస్కూల్ వరకు వస్తుందని వాటి వల్ల దోమలు ఎక్కువ ఉండడంతో విద్యార్థిని విద్యార్థులకు డెంగ్యూ తదితర వ్యాధులు సమభించే పరిస్థితి ఉందని వాళ్లు ఆరాపించారు.పంట కాలవను యధావిధిగా నీరు అన్నీ కూడా బయటికి వెళ్లడానికి కబ్జాదారులు పూడ్చినటువంటి తీసేయాలని యధా విధిగా పరిశుభ్రంగా ఉంచాలని అలా చేసిన వారిపై ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారు అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు, కిషోర్, వంశీ, కృష్ణ, పండు, రాము పాల్గొన్నారు.

ఘనంగా గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గాడిచర్ల హరి సర్వోత్తమ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మొదటగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దిన్ పాత జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉన్న నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రంలో అమీరుద్దిన్ మాట్లాడుతూ 1883 సెప్టెంబర్ 14న కర్నూలులో భాగీరథీ బాయి, వెంకటరావు దంపతులకు గాడిచర్ల హరిసర్వోత్తమ రావు జన్మించాడు. వారి పూర్వీకులుకడప జిల్లా, సింహాద్రిపురంగ్రామానికి చెందినవారు. వారిది పేద కుటుంబం. కర్నూలు, గుత్తి, నంద్యాలలోప్రాథమిక, ఉన్నత విద్య చదివాడు. ఇంకా చదువుకునే ఆర్థికస్తోమత లేకున్నప్పటికీ, ప్రతిభా పారితోషికాల సహాయంతో 1906లోమద్రాసులో ఎం.ఏ డిగ్రీ పూర్తి చేసాడు. తరువాత రాజమండ్రి ఉపాధ్యాయ శిక్షణ పొందుతుండగా,1907లోస్వాతంత్ర్య ఉద్యమంలో ప్రవేశించాడు. రాజమండ్రిలోబిపిన్ చంద్ర పాల్చేసిన ఉపన్యాస స్ఫూర్తితో విద్యార్థులంతావందే మాతరం బ్యాడ్జిలు ధరించి తరగతికి వెళ్ళారు. 1914లోబాల గంగాధర తిలక్యొక్కహోం రూల్ ఉద్యమాన్ని ఆంధ్ర రాష్ట్రకార్యదర్శిగా విస్తృతంగా ప్రచారం చేసాడు1930 నుండి రాజకీయ కార్యక్రమాలు తగ్గించుకుంటూ, తనకెంతో ప్రీతిపాత్రమైన గ్రంథాలయోద్య మంవైపు దృష్టి మరల్చాడు. ఆంధ్ర గ్రంథాలయ సంస్థకు1934నుండి జీవితాంతం అధ్యక్షుడిగా ఉన్నాడు. గ్రంథాలయ కార్యకర్తలకు, వయోజన విద్యా ఉపాధ్యాయులకు ఉపయోగపడే పుస్తకాలు రచించాడు. వారికి శిక్షణా శిబిరాలు నిర్వహించిన నట్లు , ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడు.1952లోజరిగిన అఖిలపక్ష సదస్సుకు ఆయన అధ్యక్షత వహించాడు. దాని తరపున రాష్ట్రమంతా విస్తృతంగా పర్యటించి ఉద్యమాన్ని తీవ్రతరం చేసాడు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రమే కాక, సమైక్యఆంధ్ర ప్రదేశ్రాష్ట్రం ఏర్పాటు కూడా చూసి,1960ఫిబ్రవరి 29న గాడిచర్ల హరిసర్వోత్తమ రావు మరణించాడు. ఆయన స్మారకార్థంవిజయవాడలోసర్వోత్తమ భవనం వెలసింది అని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది ,జిల్లా గ్రంథాలయ సంస్థ సీనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ ,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసా చార్ , రికార్డ్ అసిస్టెంట్ ప్రతాప్ రెడ్డి ,సుబ్బమ్మ , శేకర్ రెడ్డి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

115 జీవోను రద్దు చేయాలి..కాంట్రాక్ట్ నర్సులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర -కడప : రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ లను వెంటనే రెగ్యులర్ చేయాలని నర్సెస్ కమిటీ ఎంఎస్సి నాయకులు దాదాపు 300 మందితో కడప నగరంలోని ఏడు రోడ్ల కూడలిలో మానవహారం చేశారు.కాంట్రాక్ట్ నర్సింగ్ వ్యవస్థను ఇబ్బంది పెట్టాలా ఉన్న 115 జీవోను రద్దు చేయాలని ఎన్ఎస్సి జిల్లా అధ్యక్షురాలు బి.విజయశ్రీ, వైస్ ప్రెసిడెంట్ ఎన్. హేమలత,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. కమల్ బి డిమాండ్ చేశారు. నర్సస్ స్ట్రగుల్ కమిటీ (ఎన్ఎస్సి) ఆధ్వర్యంలో చేపడుతున్న ఆందోళనలు శనివారానికి 5వ రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలిపి మానవహారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా రెగ్యులర్ నోటిఫికేషన్ ప్రకటించలేదన్నారు. జీవో 115 ప్రకారం రెగ్యులర్ ఏఎన్ఎం లను రెగ్యులర్ స్టాఫ్ నర్సులుగా కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులుగా పదోన్నతి కల్పిస్తూ ఖాళీ స్టాఫ్ నర్సల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ లను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలన్నారు. 2011 సంవత్సరం నుండి మాకు రెగ్యులర్ నీటిఫికేషన్ లేదన్నారు.గత 15 సంవత్సరాలు నుండి వివిధ శాఖల ద్వారా ఏపీవివిపి,డి ఎంఈ,ఆర్డీ,13వ ఫైనాన్స్,డి పిహెచ్ అని విభజించి కాంట్రాక్టు వ్యవస్థలోనే రిక్రూట్మెంట్ జరుగుతుందన్నారు.రెగ్యులరైజేషన్ మరియు రెగ్గులర నోటిఫికేషన్ ఊసే లేదు.ఇలానే కాంట్రాక్ట్ వ్యవస్థలో పనిచేసుకొంటూ, ఉద్యోగ భద్రత లేకుండా మేము చాలా నష్టపోతున్నామన్నారు.మరి ముఖ్యంగా ప్రభుత్వానికి తెలియజేయడం ఏమనగా సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం కాంట్రాక్ట్ వ్యవస్థలో 3 లేదా5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుకి సర్వీస్ రిజిస్టర్ ఓపెన్ చేయించి మా సర్వీస్ కి రికార్డు పూరితంగా పొందు పరిచి రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నటువంటి ప్రతి ఒక్క కాంట్రాక్ట్ స్టాఫ్ పేరుని సర్వీసును బట్టి విడతలవారిగా ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేయవలసినదిగా పేర్కొన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈనెల 17న రెండు గంటల పాటు అత్యవసర విధులను బహిష్కరిస్తామన్నారు.18న రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక దీక్షలలో పాల్గొంటామన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ స్ట్రగుల్ కమిటీ మేల్, ఫిమేల్ స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

మానవత రైల్వేకోడూరు శాఖ నూతన కమిటి ఎన్నిక

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలం మైసూరువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మామిడికాయల యార్డు సమీపంలోని శ్రీవేణుగోపాల్ స్వామి కళ్యాణ మంటపంలో జరిగిన మానవత రైల్వేకోడూరు శాఖ ఆవిర్భావ సందర్భంగా శనివారం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం చేశారు.అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మానవత బోర్డు ఛైర్మన్ గా కీర్తిపాటి ప్రసాద్ వర్మ, డైరెక్టర్స్ గా టి వెంకటరమణ, ఎం కోటేశ్వరరావు, ఎ.శ్రీనివాసులు,సి నాగేంద్ర,పి.ఉదయ్ శంకర్, ఎస్ శివరాజు, ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షులుగా ఎం చంద్రమోహన్ రాజు, కార్యదర్శి ఆర్.చంగల్ రెడ్డి, కోశాధికారి పి.నిరంజన్ బాబు, ఉపాధ్యక్షులు కె రవీంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శి ఫణి, హెల్త్ కె బాల కృష్ణంరాజు, ఎడ్యుకేషన్ ఎ చంగల్ రాజు, ఎమర్జెన్సీ ఎన్ సురేష్ రాజు, అవేర్నెస్ డి చంద్రశేఖర్,అడ్వైజర్ బోర్డు ల్యాండ్ లార్డ్ ఎస్ సుబ్బరాజు, రిటైర్డ్ ఎఇఇ జి మనోహర్,ఎస్ మస్తాన్ సాహెబ్,బి గంగన్న యాదవ్,జి ఆదినారాయణ రెడ్డి,ఇ నాగేశ్వరరావు తదితరులచే మానవత సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి, సెంట్రల్ కమిటి సభ్యులు ఎన్ సహదేవ రెడ్డి, రామాంజనేయ రెడ్డి నూతన కమిటి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. మానవత సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామ చంద్రారెడ్డి మానవత శాంతి జీవనం గురించి ఉత్తమ సమాజం నిర్మాణమే మానవత ధ్యేయం అని ఉపన్యాసం ఇచ్చారు.

రాజీమార్గమే రాజమార్గం :సివిల్ జడ్జీ షేక్ ఫైజాన్నిసా

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : క్షణికావేశంలో గొడవలు పడకుండా చిన్న చిన్న విషయాలు రాజీ పడడమే రాజమార్గ మని లక్కిరెడ్డి పల్లె సివిల్ జడ్జీ షేక్ ఫైజాన్నిసా పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లె కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో పరిస్కారం కాని సివిల్ కేసులు బ్యాంకార్ల ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించని మొండిబకాయిల లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని కోర్టు వర్గాలు తెలిపారు. 58 కేసులుగాను 3,85,800 రూపాయాలు కేసులు సమస్యలు పరిస్కారం అయినట్లు వారు తెలిపారు. గ్రామాలల్లో భూ తగాదాలు, చిన్న చిన్న గొడవలు, ఇంటి స్థలాలు సమస్యలు గ్రామం లోఎనే పరిస్కరించుకోవాలని ప్రతి సారి పోలీసు స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగద్దని కక్షదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.ఎల్ .రామచంద్రారెడ్డి, రెడ్డెన్న, చెన్నక్రిష్ణయ్య, పోలీసు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కోలాహలంగా గణనాధుని నిమజ్జన మహోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు:మండలవ్యాప్తంగా ఎనిమిది రోజుల పాటు భక్తుల నుంచి విశేష పూజలందుకున్న విఘ్ననాయకుడు శనివారం గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. గణేష్ నిమర్జనోత్సవం సందర్భంగా పట్టణంలోని బస్టాండ్,గేటు నాలుగురోడ్ల కూడళ్ల వద్ద మధ్యాహ్నం నుంచి కోలాహలం మొదలయ్యింది.వాడవాడలా కొలువుదీరిన గణేష్ విగ్రహాలు డప్పులు,మేళతాళాలు,గానా భజంత్రీలు,బాణసంచా పేలుళ్ల నడుమ బారులు తీరిన భక్తులు గణనాధునికి నీరాజనాలర్పించారు. ముఖ్యంగా శోభాయాత్రలో యువకులు,చిన్నారులు కేరింతలు కొడుతూ నిమర్జనోత్సవంలో పాల్గొన్నారు.వెలిగల్లు జలాశయంలో ఈఏడు విగ్రహ నిమర్జనానికి అనుమతులు లేకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న చెరువుల్లో గణేష్ నిమజ్జనం చేశారు.

సీఎం చంద్రబాబు, ఎక్సైజ్ మినిస్టర్ కొల్లు రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర-సిద్ధవటం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు శనివారం ఎక్సైజ్ శాఖ పోలీస్ స్టేషన్లో ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మా శాఖను నిర్లక్ష్యం చేసి వ్యవస్థలు విభజించి సర్వ నాశనం చేసి మాకున్న అధికారం మొత్తం మంట కలిపారని నూతన కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్ఫోర్స్మెంట్ శాఖ రద్దు చేయడం చాలా సంతోషకరమని అప్పటి ప్రభుత్వంలో మా శాఖకు లేని అధికారం ఇచ్చి మా డిపార్ట్మెంట్లో ఉన్న హక్కులను సర్వ నాశనం చేశారని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు వెల్లడించారు. అస్తవ్యవస్థలైన అధికారాలు ఇవ్వడం ఎక్సైజ్ శాఖ పూర్తిగా మరుగున పడటం జరిగిందని ఎక్సైజ్ శాఖ సర్వ హక్కులు వచ్చే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం చాలా సంతోషకరమని అక్రమ మద్యం గంజాయి నాటు సారా ఎవరైనా కూడా విక్రయిస్తే చర్యలు తప్పవు అని అన్నారు.

ప్రభుత్వ ఇసుక డంపింగ్ యార్డ్‌కు అడ్డుపడటం తగదు :తసిల్దార్ మురాద్షావలీ

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం జ్యోతి గ్రామపంచాయతీ ప్రభుత్వ ఇసుక డంపింగ్ యార్డ్ అడ్డుపడడం తగదని సిద్ధవటం మండల తహసిల్దార్ మురాద్షావలీ శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతి పెన్నా నది ప్రభుత్వ ఇసుక డంపింగ్ వద్ద శనివారం పిన్నపురెడ్డి వెంకటసుబ్బమ్మ అనే మహిళ ప్రభుత్వ ఖజానాను గండి కొడుతూ వాహనాలు వెళ్లకుండా అడ్డగించుకోవడం చట్ట విరుద్ధమని ఆ మహిళకు అక్కడ ఎటువంటి ప్రభుత్వ భూమి లేదని సర్వే చేసి కూడా తెలిపామని సర్వే నెంబర్ 143/1/143/2 ప్రభుత్వ భూమిగా కలదని ఆమెకు ఎలాంటి హక్కు లేవన్నారు. ఆర్ ఎస్ ఆర్ ప్రకారం 2001లో ప్రభుత్వ చుక్కల భూమిగా ఉందని ఆమెకు ఎలాంటి హక్కు లేదన్నారు. ప్రభుత్వ ఇసుక రవాణా యధాతధంగా జరిగేందుకు సిద్ధవటం పోలీస్ శాఖ అనుమతితో మహిళ పోలీసులచే అడ్డుపడుతున్న మహిళలను స్థానిక పోలీస్ స్టేషన్ తీసుకెళ్ళమని చెప్పామని ఆయన అన్నారు. ఆ ప్రాంతానికి సిద్ధవటం మండల ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో మహిళా పోలీసులు అడ్డుపడుతున్న మహిళను అదుపులోకి తీసుకున్నారు.

పెద్దిరెడ్డికి ఘన స్వాగతం పలికిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కి వైసీపీ నాయకులు, శ్రేణులు, పీలేరు సర్పంచ్ హబీబ్ బాషాలు ఘన స్వాగతం పలికారు. పీలేరు మండలం వేపులభైలు పంచాయతీ గాయం వారి పల్లిలో గాయం వెంకటరమణ రెడ్డి గాయం పుల్లారెడ్డి, గాయం భాస్కర్ రెడ్డి ల తల్లి రంగమ్మ మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో శనివారం కర్మక్రియలకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పీలేరుకు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరిని పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పేరు, పేరునా పలకరించారు. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి రాకతో వైసీపీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వైసీపీ నాయకులు, శ్రేణులు, పెద్దిరెడ్డి అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న హాజరైయ్యారు.

మీలాదున్నబి నిర్వహిస్తున్న పెనుగొండ పీఠాధిపతులు తాజ్‌బాబా

విశాలాంధ్ర-గుర్రంకొండ: చర్లపల్లి గ్రామంలో పెనుగొండ పీఠాధిపతులు తాజ్ బాబా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రపంచ చివరి దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు సల్లం జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు ఈ సందర్భంగా పెనుగొండ పీఠాధిపతులు తాజ్ బాబా మాట్లాడుతూ 18 ,19, 20, తేదీలలో మొహమ్మద్ ప్రవక్త యొక్క ఆసారే ముబారక్ ను నిర్వహిస్తున్నామని అలాగే అందరికీ అన్నదాన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ ప్రవక్త యొక్క అసరే షరీఫ్ పాల్గొని వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. గొప్ప కవులచే ముషాయిరా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలుగులో ప్రవక్త యొక్క సందేశాన్ని తెలియజేశారు .ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

మిట్స్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు మంజూరు

విశాలాంధ్ర -మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు బి.టెక్ చదువుతున్న 117 మంది విద్యార్థినిలకు ఏఐసీటీఈ మెరిట్ స్కాలర్‌షిప్ లు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ అన్నారు. చదువుకోవాలి అనే ఆలోచన, తెలివితేటలు ఉండి ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరమవుతున్న అమ్మాయిలకు ఏఐసీటీఈ స్కాలర్‌షిప్ పేరిట భరోసా కల్పిస్తోంది అని, ఆర్థికంగా అండగా నిలవడానికి అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) న్యూ ఢిల్లీ వారు ఇంజినీరింగ్ చదువుతున్న అమ్మాయిల కోసం ప్రగతి పేరుతో స్కాలర్‌షిప్‌లు ఏర్పాటు చేసింది అని అన్నారు. ఎంపిక అయిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున అందించినట్లు ఆయన అన్నారు. స్కాలర్‌షిప్ అందుకున్న విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మరి మెరిట్ యు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా, మౌలాలి తదితరులు అభినందనలు తెలియజేసారు.

జాతీయ నులి పురుగుల నివారణపై అవగాహన

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ (ఎస్ఐఆర్ డిఎస్) ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వైఎంఆర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లె హిమబిందు మాట్లాడుతూ 17వ తేది మంగళవారం అన్ని అంగన్‌వాడి సెంటర్స్, స్కూల్ నందు 1 నుండి 19సంవత్సరాల లోపు పిల్లలకు అల్‌బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని, కావున ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ పిల్లలకు తప్పక వేయించుకోవాలన్నారు. నులి పురుగులు సోకిన పిల్లలలో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, నీరసం, కడుపునొప్పి, వికారం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. అల్‌బెండజోల్ మాత్రలు మింగడం వల్ల రక్తహీనతను నివారించడం, పోషకాల గ్రాహ్యతను మెరుగుపరచడం అలాగే చదువుపై ఏకాగ్రతను నేర్చుకొనే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. అలాగే నులి పురుగులు సంక్రమించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొంటూ, శుభ్రమైన నీటిని తాగాలని అలాగే ఏదైన తినకముందు తిన్న తర్వాత మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. అనంతరం వైఎంఆర్ కాలనీ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్‌డిఎస్ ప్రెసిడెంట్ ఎంవీ సుబ్బారెడ్డి, కార్యదర్శి చెన్నయ్య, సభ్యులు రమణమ్మ, గంగాభవాని మరియు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ రోడ్డు పనుల్లో అపశృతి

టిప్పర్‌లోని రాళ్లు పడి వ్యక్తి మృతి: ఇద్దరు కార్మికులకు గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లె : జాతీయ రహదారి పనులు చేస్తున్న కార్మికులపై ప్రమాదవశాత్తు టిప్పర్ లో నుండి రాళ్లు పడి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరిని జిల్లా ఆస్పత్రిలో చికిత్సలు అందించి అక్కడి నుంచి తిరుపతికి తరలించారు.. బి కొత్తకోట మండలంలో శనివారం జరిగిన ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు.. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గంలోని బి కొత్తకోట మండలం, తుమ్మనం గుట్ట వద్ద శనివారం మధ్యాహ్నం జాతీయ రహదారి పనుల్లో అపశృతి చోటు చేసుకుంది. టిప్పర్ లోని రాళ్లను అన్లోడ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కార్మికుల మీద పడడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డారు. బాధితులను వెంటనే కంపెనీ వాహనములో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా బీహార్ రాష్ట్రం, గోపాల్ గంజ్ జిల్లా, లాక్వార్ గ్రామానికి చెందిన అమర్ సింగ్ కుమారుడు అతుల్ కుమార్ సింగ్ (45), మార్గమధ్యంలోనే మృతి చెందాడని పరీక్షించిన డాక్టర్లు తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ మరో ఇద్దరిలో, అదే ఊరికి చెందిన పంకజ్ కుమార్ సింగ్ (43) మహారాష్ట్రకు చెందిన రామ్ ధ్యాన్ (45)లను ప్రథమ చికిత్సలు అందించిన డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం వారిని వెంటనే తిరుపతి రుయాకు రిఫర్ చేశారు. కంపెనీ సిబ్బంది వారిని వెంటనే తిరుపతి రొయ్యా ఆసుపత్రికి ప్రైవేటు వాహనంలో తరలించారు. ఈ విషయమై బి కొత్తకోట సిఐ రాజారెడ్డి మాట్లాడుతూ.. ముంబై టు చెన్నై జాతీయ రహదారి నాలుగు రోడ్ల పనులకు ఓ కంపెనీలో మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కార్మికులు పదుల సంఖ్యలో పనిచేస్తున్నారన్నారు. రోజు మాదిరిగానే శనివారం పక్కనున్న గుట్టల నుంచి టిప్పర్లతో బండరాలను తీసుకువచ్చి రోడ్డులోని గుంతలను పూడ్చుతుండగా, టిప్పర్లోని రాళ్లు కార్మికులపై పడ్డాయన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు గాయపడ్డ వారిని కంపెనీ వాహనములో హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి బీహార్ రాష్ట్రానికి చెందిన అతుల్ కుమార్ సింగ్ చనిపోయాడని చెప్పారు. మరో ఇద్దరు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు తిరుపతికి రిఫర్ చేశారు. బి.కొత్తకోట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా వినాయకుని నిమజ్జన వేడుకలు

విశాలాంధ్ర- పీలేరు : వినాయక చవితిని పురస్కరించుకుని గత ఎనిమిది రోజులుగా పూజలు అందుకుంటున్న గణపయ్య మేళ్లచెరువు గ్రామం హరిజనవాడలో తొమ్మిదవ రోజుబాజ బజంత్రీలు నడుమ పుష్ప పల్లకిపై ఊరేగింపుగా తీసుకెళ్లి గంగ వడిలో నిమజ్జనం చేశారు ఈ సందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్, ఎం ఎస్ పి నాయకులు జై బోలో గణేష్ మహారాజ్ అంటూ ఎం ఆర్ పి ఎస్ అధినేత మందకృష్ణ మాదిగ చిత్రపటాలతో ఎం.ఆర్.పి.ఎస్ జెండాలు పట్టుకొని ఊరేగింపుగా హరిజనవాడ నడిగడ్డ ఆశ్రమం మీదగా ఊరేగింపుగా వెళ్లి గ్రామ సరిహద్దులోని పెద్ద చెరువులో బొజ్జ గణపయ్యను నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, ఎంఆర్‌పిఎస్ పీలేరు మండలం ఇంచార్జ్ శరన్ కుమార్, వి హెచ్ పి ఎస్ నాయకులు భాస్కర్, విద్యార్థి విభాగం అన్నవరం, రాజశేఖర్, కళ్యాణ్, కుమార, మధు, సత్తి, చంద్రన్న, చంగన్న, సీనియర్ నాయకులు మహేష్, రమణ ,నాగరాజా, శ్రీరాములు, అర్జునయ్య, కొండయ్య, ధనరాజు సురేష్, యువ నాయకులు వి రాజేష్, నరసింహ, మాధవ, రమణ మహిళలు నిర్మల, రెడ్డమ్మ, మల్లీశ్వరి, మాధవి, మమత, సౌందర్య, మీనా, కనకమ్మ, సంపూర్ణ, చిన్నపిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు జీతాలు ఇవ్వకపోతే వీధి పోరాటాలు

విశాలాంధ్ర- పీలేరు : సెప్టెంబర్ చివరి కల్ల వాలంటీర్లకు జీతాలు ఇవ్వకపోతే వీధి పోరాటాలే శరణ్యం తప్పదని టి ఎల్ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటరీ అసోసియేషన్ అనుబంధంగా ఏర్పాటయింది.వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్నికల హామీల ప్రకారం 10,000 గౌరవ వేతనం ఇవ్వాలి. రాజకీయ ఒత్తులకు రాజీనామా చేసిన వాలంటీర్లు కొనసాగించాలి. గౌరవ వేతన బకాయిలు చెల్లించాలి, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వార్డు వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలి. గ్రామ వార్డు సచివాలయాల్లో వాలంటరీ చేత అటెండెన్స్ అనేది క్రమబద్ధీకరించాలి. డిమాండ్ చేశారు. వాలంటీర్స్ ను రాజకీయ పార్టీల ముసుగులో కాకుండా ఎవరు అధికారంలో ఉన్న ప్రజలకు సేవ చేయడమే మా వంతు బాధ్యతను నిర్వహిస్తున్నామే తప్ప ఇంకోటి కాదు రాజకీయరంగు మా వాళ్లకు పుయ్యకండి, సీఎం చంద్రబాబు నాయుడు తక్షణమే బకాయి గౌరవ వేతనాలు ఇవ్వాలి, లేకపోతే సెప్టెంబర్ 30 తేదీ లోపు పరిష్కరించకపోతే వీధి పోరాటాలతో ముందుకు వెళ్తామని హెచ్చరించారు. అన్ని జిల్లాల వాలంటరీలను సంఘటితం చేసి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్తామని జిల్లాలో ఉన్న వాలంటీర్లు అందరూ కలిసికట్టుగా రావాలని ఆయన పిలుపునిచ్చారు అన్నమయ్య జిల్లాలో వాలంటరీ అసోసియేషన్ బలోపేతం చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

వరద బాధితులకు ఎమ్మెల్యే షాజహాన్ భాషా సేవలు అమోఘం

విశాలాంధ్ర-మదనపల్లి : విజయవాడలో పది రోజుల క్రితం వరదలు కారణంగా నీట మునిగి సర్వం కోల్పోయిన వరద బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష వారం రోజులు పాటు శ్రమించి 50 లక్షల రూపాయలు విలువైన నిత్యావసర సరుకులు, గ్యాస్ స్టవ్వులు,బట్టలు మూడు లారీలలో తరలించి వరద బాధితులను ఆదుకోవడం 175 మంది ఎమ్మెల్యేలలో ప్రత్యేక స్థానాన్ని సాధించారని మదనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రశంసించారు. శనివారం మదనపల్లి పట్టణం స్థానిక ఎన్టీఆర్ కూడలిలో జెసిబి వేణుఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి నివాళులు అర్పించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాషా చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కష్టమంటే చూడలేని వ్యక్తిగా, పేద ప్రజలను అభిమానించే మదనపల్లి శాసనసభ్యులు విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు తన వంతు సాయంగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తల సమన్వయంతో 50 లక్షల రూపాయల విలువైన నిత్యవసరాలను పోగుచేసి విజయవాడ వరద బాధితులకు రెండు రోజులుగా పంచి పెడుతుండటం ఆయన గొప్పతనానికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్న కార్యకర్తలను ప్రజలను ఆదుకునేందుకు ఎప్పుడూ ముందుంటుందని నిరూపించిన వ్యక్తి షాజహాన్ భాష అని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రంగస్వామి నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతబోలు సుధాకర్,రామ్మూర్తి నాయుడు, పెరవల్లి మధు, పట్టణ ఉపాధ్యక్షుడు ఎర్రబల్లి వెంకట రమణారెడ్డి, నవీన్ చౌదరి,బిల్డర్ రామకృష్ణ, జీవీ నాయుడు, మేస్త్రి శ్రీనివాసులు, జెవి రమణ, రాయపోటి శశి కుమార్,చిప్పిలి చెన్నాయుడు,మాజీ కౌన్సిలర్ రాధా, పులి మహాలక్ష్మి,టీఎన్ఎస్ఎఫ్ ప్రభాకర్, శ్రీరామ వినోద్, భాస్కర్, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్ : కేసు నమోదు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని రాయవరం సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సీఎం,ఎక్సైజ్ శాఖ మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర- పీలేరు: స్థానిక పీలేరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డి ఎస్ ఈ ఓ అన్నమయ్య వారి ఆధ్వర్యంలో సీఐ. శ్యాంప్రసాద్, యస్.ఐ.కవీశ్వర్ నాయుడు, సిబ్బంది సంయుక్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో శాఖను రద్దు పరుస్తు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్టెంటును పునరుద్ధరించినందుకు గాను ధన్యవాదములు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శేఖర్, సుధాకర, రమేష్, చందు, నాగేంద్ర, శివ సుదర్శన్ రావు, సునీల్, సుకుమార్, కుళ్ళయప్ప వేణు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-రామసముద్రం: మదనపల్లికి చెందిన రామానేత్రాలయా ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని చెంబకూరు శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి శిబిరంలో 160 మంది కంటి పరీక్షలు చేయించు కున్నారు. వీరిలో 62 మంది కంటి శాస్త్ర చికిత్సలకు ఎంపికైనట్లు కంటి వైద్య నిపుణులు ఫ్యాకో సర్జన్ మహేష్ రెడ్డి తెలిపారు. వీరందరికి ఈ నెల 16 వ తేదీన మదనపల్లి రమా నేత్రాలయా ఆసుపత్రిలో ఉచిత చికిత్సలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మల్లికార్జున, గౌరీష్ , జగన్నాథ్, యస్వంత్ పాల్గొన్నారు.

గుడి రూములు తొలగించే ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ నాయకుల ఆందోళన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జూటూరు కళాక్షేత్రం పక్కన పెద్దమ్మ గుడి రూములు తొలగించాలని మున్సిపల్ కమీషనర్ ఉత్తర్వులు ఇవ్వడం సమంజసం కాదని ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ మాదిగ అన్నారు. శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. జూటూరు కళాక్షేత్రం పక్కన పెద్దమ్మ గుడికి కేటాయించిన వంటశాల గదులను తొలగిస్తాం అని కమీషనర్ నిన్నటి దినం ఉత్తర్వులు ఇవ్వడం ఏమిట న్నారు. 2009లో పెద్దమ్మ గిడి నిర్మించామని అప్పటి నుండి నిత్యం పెద్దమ్మకు పూజలు చేస్తుంటే పండగల సమయంలో అన్నదానము చేస్తున్నామన్నారు. పెద్దమ్మ గుడి రూములు తొలగిస్తాం అని పేర్కొనడం పట్ల కమీషనర్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. రూములకు సంబంధించి ఈ నెల 17న హైకోర్టులో వాయిదా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు: కేసు నమోదు

విశాలాంధ్ర-సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని జి రెడ్డి వారి పల్లి పంచాయతీ చెప్పిడివాండ్లపల్లె మార్గమధ్యంలో చెరువు కట్టపైన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ప్రమాదంలో ముగ్గురికి గాయాలైనట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు జేసీ కురవపల్లికు చెందిన మూడే కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అసౌకర్యాలకు లోగిళ్లు - వేంపల్లె హొటళ్లు

రాతలకే పరిమితమైన నిబంధనలు -చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పంచాయతీ పరిధిలోని హొటళ్లు అసౌకర్యాలకు లోగిళ్లుగా మారాయి. వీటి గురించి పట్టించుకునే అధికారులు ఆమడదూరంలో ఉండిపోవడంతో హొటళ్ల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేపర్లలోని రాతలు వరకే పరిమితమైన నిబంధనలు..ఆహారం, పానీయాల నాణ్యత ప్రమాణాలకు సంబంధించిన వివిధ విధులను నిర్వహించడానికి ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) తప్పనిసరి నిబంధనల్లో ఉండగా,వాటిని వేంపల్లి లోని పలు రెస్టారెంట్ల యజమానులు తుంగలో తొక్కుతున్నారు.వేంపల్లి పట్టణ ప్రజలతోపాటు ఎంతోమంది సామాన్య ప్రజలు తమ పనుల నిమిత్తం పట్టణానికి వెళ్లే తరుణంలో సమయానికి ఏదో ఒకటి తిని ఒక మంచి శుద్ధమైన నీటిని తాగాలని భావించే నేపథ్యంలో అటు హొటల్స్ మరియు రెస్టారెంట్లకు వెళితే అక్కడి యజమానులు వాటిని చనువుగా తీసుకొని అడ్డగోలుగా పరిమితిని మించి వసుళ్లను చేసుకుంటూ..నాణ్యతను పాటించకుండా తిండిని పెట్టడం ఒక ఎత్తు అయితే,పలు హొటల్ లో ముందు రోజు వండినటువంటి తిండిని కూడా వెచ్చ చేసి పెట్టిన దాఖలాలు కూడా ఉన్నాయని ఎంతోమంది చెవులు కోరుకుంటున్నటువంటి దుస్థితి.ఒకసారి వాడిన వంట నూనెనే మళ్లీ వినియోగించడం ప్రమాదకరమని సంబంధిత ఫుడ్ అధికారులు పర్మిషన్ పత్రంలోనే తెలియ చెప్పడం జరుగుతుంది.కానీ వాటిని లెక్క చేయరు మన రెస్టారెంట్ యజమానులు.సరే పెట్టిన తిండికి అనుసంధానం చేస్తూ కాసిన్ని శుద్ధమైన నీటిని అందిస్తున్నారా అంటే అదీ లేదు.డబ్బు విక్రయించి మంచినీటి బాటిల్ తీసుకుందామా అంటే వాటిపై కూడా ఎమ్మార్పీని మించి అధిక రేట్లతో కొరడా ఝులం విసురుతున్నటువంటి దౌర్భాగ్య దుస్థితిలో మన వేంపల్లి పట్టణంలో ఎన్నో హొటల్స్,రెస్టారెంట్లు మన కళ్ళ ముందు దర్శనమిస్తాయి.ఇందులో ఒక చాకచక్యమైన విషయం ఏమిటంటే సామాన్యులకు నిత్యం అవసరం అయిన వాటిపై ఎటువంటి రాజకీయ నేతలు కానీ అధికారులు గానీ జులం విప్పరు.ఇది దేనికి సంకేతమో కూడా తెలియని పరిస్థితి.అంటే వీటిని సామాన్య పౌరుడు ప్రశ్నించడం లేదనే ఒక ధైర్యమా? లేకుంటే ఇటువంటి వాటిపై అధికారులకు ఉన్నటువంటి మమకారమా? ఏమిటో మరి వారికి తెలియాలి! అయితే పట్టణంలో మంచినీటి వసతులు ప్రభుత్వం ఎక్కడ కూడా వాటర్ ట్యాంక్ గాని,సింటెక్స్ కానీ,మంచి త్రాగునీటి సదుపాయం గాని వేంపల్లి పట్టణ పరిధిలో ఎక్కడ కూడా లేదనే చెప్పుకోవాలి..అలా లేని నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితిలో ఒక వాటర్ బాటిల్ డబ్బు పెట్టి కొందామా అంటే వాటిపై ఎమ్మార్పీ రేట్లు అధిగమించి డబ్బు చెల్లించవలసి వస్తుంది.కూటికి,నీటికి కూడా సరైన వెసులుబాటు లేని దుస్థితి నేడు పట్టణంలో పుష్కలంగా నెలకొని ఉందని చెప్పుకోవాలి.అంతేకాకుండా మార్కెట్లో విక్రయించే పాలు,మాంసం రేట్లు కూడా పేపర్లలో రాతల వరకే పరిమితం.అధికారులు పలుమార్లు తాము కేటాయించిన రేట్లకే మార్కెట్లలో మాంసాన్ని విక్రయించాలని స్టేట్మెంట్లు ఇస్తారే తప్ప..అవి స్టేట్మెంట్ల వరకు మాత్రమే పరిమితం..అమలు మాత్రం ఎప్పటికీ కానీ నేపథ్యాన్ని ప్రతి ఒక్కరు చూసి ఉంటారనేది ఒక వాస్తవ యదార్థ ఘటన.నియోజకవర్గ పరిధిలో పెద్ద మండలం అయినటువంటి వేంపల్లి పట్టణ పరిధిలోనే ఇటువంటి సంఘటనలు తలెత్తుతున్నాయి అంటే ఇక మిగతా మండలాల పరిస్థితి మనం చెప్పవలసిన అవసరం లేదు.కాబట్టి అధికారులు ఇప్పటికైనా సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని నిబంధనలను తుంగలో తొక్కి ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటే మంచిదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ఆప్కాస్ సిబ్బందికి వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర- మదనపల్లె: మదనపల్లి ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బంది 26 మందికి పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 12 రోజు శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిలో లో దాదాపు 26 మంది అవుట్ సోర్సింగ్ (ఆప్కాస్) సిబ్బంది పనిచేస్తున్నారని వీరిలో నలుగురుకి 13 నెలలుగా, మరో 22 మందికి ఏడు నెలలుగా వేతనాలు రాలేదని, జీతాలు లేని కారణంగా ఆప్కాస్ సిబ్బంది కుటుంబ సభ్యుల పోషణ, పిల్లలు చదువులు,ఇంటి అద్దెలు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఆప్కాస్ సిబ్బంది ఒకవైపు డ్యూటీలు చేసుకుంటూ మరో జీతాలు కోసం వారం రోజులుగా ఆసుపత్రి ముందు నిరసనలు తెలియజేస్తున్నా స్థానిక ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆప్కాస్ సిబ్బంది పట్ల సూపరింటెండెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అందుకనే ఈరోజు బిక్షం అడుక్కొని తినాల్సి వస్తుంది దీనికి కారణం సూపరింటెంట్ నిర్లక్ష్యం వల్ల జీతాలు పడటం లేదు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పట్టణ కార్యదర్శి తిరుమల సాంబశివ, కృష్ణప్ప దేవా మురళి మేస్త్రి సుబ్రమణ్యం మృదుల మాధవి రేవతి తులసి ప్రభావతి అమ్మ ఉష చంద్రిక హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మానవతకు చేయూత

విశాలాంధ్ర-పీలేరు: మానవత సంస్థ చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు చేయూతనిస్తూ పీలేరు మాజీ ప్రధానోపాధ్యాయులు కీ, శే: జీ ,మునిరత్నం ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి జి రాజేశ్వరి మరియు కుటుంబ సభ్యులు సంస్థకు5000 /- విరాళంగా అందజేశారు. ఈ సొమ్మును సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించవలసిందిగా కోరుచు ,వారు ఈ మొత్తం అందజేశారు పీలేరులో మానవత చేస్తున్న కార్యక్రమాలు సంతోష దాయకుండా ఉన్నాయని మరింత చురుకుగా సేవా కార్యక్రమం చేయాలని తెలిపారు. చైర్మన్ వి.రామచంద్ర మాట్లాడుతూ.మునిరత్నం ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారికి మానవత ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం లోమానవత అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి బి.వి.సురేష్, కోశాధికారి జగన్మోహన్ కన్వీనర్ వై .వి . రమణ,కో చైర్మన్ కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ మైండ్స్ సేవలకు భారత సేవారత్న అవార్డు

విశాలాంధ్ర- మదనపల్లి : బెంగళూరులోని జక్కుర్..,బి.ఆర్. అంబేద్కర్ భవన్ నందు సోమలరాజు ఫౌండేషన్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా నాలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థలను గుర్తించి జాతీయ అవార్డులు ప్రదానం చేశారు. మదనపల్లి ముఖ్య కేంద్రం గా ఫుడ్ బ్యాంక్స్,సానిటరీ ప్యాడ్ బ్యాంక్, ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్,క్యాన్సర్ భాదితులకు ఉచితంగా విగ్గులు,ఉచిత రక్తవర్గీకరణ,రక్తదాన శిబిరాలు, అనాథ మృతదేహాల అంత్యక్రియలు, కరోనా విపత్కర పరిస్థితుల్లో నిస్వార్థపు సేవలు,కరోనా మృతదేహాల అంత్యక్రియలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలకు గాను సోమలరాజు ఫౌండేషన్ వారు హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ ను దుశ్శాలువ కప్పి,ప్రశంస పత్రం తో పాటు విశిష్ట గౌరవ జాతీయ భారత సేవా రత్న అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ హెల్పింగ్ మైండ్స్ సభ్యుల అందరి కృషి వల్లే సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నామని,అవార్డ్ రావడం మరింత బాధ్యతలు పెంచిందని, తమ సేవలను గుర్తించి భారత సేవా రత్న అవార్డు ప్రదానం చేసిన సోమలరాజు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్,నవీన్,సుకుమార్ పాల్గొన్నారు

నేటి నుండి పాత రాయచోటి దర్గాలో ఉరుసు ఉత్సవాలు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం పాత రాయచోటిలో వెలసి ఉన్న హజరత్ జమాలుల్లా బాబా ఉరుసు మహోత్సవాలు ఈ నెల 15వ తేదీ నుండి జరగనున్నాయి. 15వ తేదీ ఆదివారం గంధం ఊరేగింపుతో ఉరుసు మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అదే విధంగా ఈ నెల 16వ తేదీ సోమవారం మధ్యాహ్నం దర్గా ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం.. అదే రోజు సాయంత్రం ఉరుసు ఉత్సవం జరగనుంది. 17వ తేదీ మంగళవారం తహలీల్ ఫాతేహా కార్యక్రమంతో ఉరుసు ఉత్సవాలు ముగియనున్నాయి.ఉరుసు ఉత్సవాలకు హిందూ, మహమ్మదీయ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు.

అధైర్యపడవద్దు అండగా ఉంటాం - ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: అధైర్యపడవద్దు అండగా ఉంటాం అని కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అగ్రికల్చర్ వైస్ ఛాన్సలర్ పోలీ రాఘవరెడ్డి కుటుంబానికి భరోసా ఇచ్చారు.పుల్లంపేట మండలం తిరుమలయ్యగారిపల్లి గ్రామ వాస్తవ్యులు అగ్రికల్చర్ వైస్ ఛాన్సలర్ పోలీ రాఘవరెడ్డి సతీమణి భారతి ఇటీవల అమెరికాలో మృతి చెందింది,మృత దేహాన్ని శనివారం స్వగ్రామానికి తీసుకువచ్చారని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటిన తిరుమలయ్యగారిపల్లికి వెళ్లి మృత దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నడుస్తూ మొక్కు చెల్లించుకున్న టీడీపీ కార్యకర్త

విశాలాంధ్ర-గాలివీడు: మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని గతంలో మొక్కుకున్న కోరిక మేరకు టీడీపి కార్యకర్త ఎద్దుల రామాంజులు మోకాళ్లపై నడుస్తూ తన మొక్కును చెల్లించుకున్నాడు. గాలి వీడుకు చెందిన టీడీపీ కార్యకర్త రామాంజులు శనివారం తమిళ నాడులోని వేళంగణి మాత చర్చిలో దాదాపు 2 కిలోమీటర్ల వరకూ తన కుటుంబ సభ్యులతో కలసి మోకాళ్ళపై నడుస్తూ మొక్కులు తీర్చుకున్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన అభిమాన నాయకుడు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పాటు మంత్రి పదవి కూడా చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు.

వైసీపీ నాయకులపై దాడులు మానుకోవాలి : ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : రెండు రోజుల క్రితం జమ్మలమడుగు మండల పరిధిలోని పెద్దదండ్లూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు హనుమంత రెడ్డిపై ఉద్దేశ పూర్వకంగా దాడి జరిగింది. ఘర్షణలో తీవ్ర గాయాలతో జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. హనుమంత్ రెడ్డిని పరిశీలించి కన్ను క్రింద, దవడ, ముక్కు, పాదం భాగాలకి చెందిన ఎముకలు ఫ్యాక్చర్ కావడం జరిగింది. ఈ మేరకు హైదరాబాదు నగరంలోని సిటీ న్యూరో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న హనుమంతురెడ్డిని జమ్మలమడుగు ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పరామర్శించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి పోలీస్ శాఖ అధికారులను కోరారు.

పులివెందుల మెడికల్ కళాశాలకు కేటాయించిన..

ఎంబిబిఎస్ సీట్లను కొనసాగించాలి :ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : అంబేద్కర్ సర్కిల్లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పులివెందుల మెడికల్ కళాశాలకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎంసిఐ ద్వారా కేటాయించిన సీట్లను తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు, అధ్యక్షులు శివ శంకర్ శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలోని పులివెందులకు ప్రభుత్వ మెడికల్ కళాశాల రావడం దానికి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ సంవత్సరం 50 ఎంబిబిఎస్ సీట్ల కేటాయింపు చేయడం జరిగిందని అయితే చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం విజ్ఞానానికి అవకాశం ఇవ్వాల్సినటువంటి ప్రభుత్వం ఇవ్వకుండా ఉండడం దుర్మార్గమని అన్నారు. వైద్య విద్య కోసం ఇతర దేశాలకు వలస వెళుతున్నటువంటి విద్యార్థులు కోట్ల రూపాయలు పెట్టి నష్టపోతున్నటువంటి సంగతి ప్రభుత్వం గుర్తుంచుకోవాలని, ఏది ఏమైనా పులివెందుల మెడికల్ కళాశాల సీట్ల భర్తీ చేయడం ద్వారా రాష్ట్ర విద్యార్థులకు మంచి అవకాశం అని అలాంటిది ప్రభుత్వం కొనసాగించకుండా తిరిగి పంపడం అన్నటువంటిది విద్యార్థులను మోసం చేయమని అన్నారు. కడప జిల్లా మొత్తంగా 7 నియోజకవర్గాల్లోన టిడిపి ప్రభుత్వానికి ఐదు సీట్లు కేటాయించి గ్రాడ్యుయేట్ ఎలక్షన్స్ లో పులివెందుల మొదలుకొని తమ యొక్క పార్టీకి ఈ జిల్లా విద్యార్థులు యువకులు ప్రజలు విశ్వసనీయతను తెలిపారని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు లెటర్ రాయడం ద్వారా రాజకీయ కుట్ర కోణం స్పష్టంగా కనబడుతున్నదని కాబట్టి మరొకసారి రాష్ట్రప్రభుత్వం పునర్ ఆలోచించాలని మూడవ కౌన్సిలింగ్లోనైనా మెడికల్ సీట్లు పులివెందులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అరుణ్ నాయకులు తేజ చంద్ర రాజేష్, అశోక్, అకిరానంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు వివేకానంద పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం వివేకానంద పాఠశాల విద్యార్థుల రాష్ట్ర స్థాయిలో జరిగే ఎస్‌జిఎఫ్ పోటీలకు ఎంపికయ్యారు. ఆ మేరకు ఈ13వ తేదీన 68వ ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి అండర్ 19 రగ్బీ సెలెక్షన్స్ గండి లోని గురుకుల పాఠశాలలో జరిగాయి. ఇందులో కడప జిల్లా రగ్బీజట్టుకు సింహాద్రిపురం వివేకానంద హై స్కూల్ కు చెందిన విద్యార్థులు టి. హరీష్, ఇ.ప్రవీణ్ ఎంపికైనారు. వీరు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యా ర్థులను పాఠశాల కరస్పాండెంట్ కె.ఖాదర్ వలి, డైరెక్టర్ కె.ఎం. జాఫర్, పి.ఇ.టి.మరియు ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు అభినందించారు.

మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ట్రాఫిక్ పోలీసు సీఐ డికే జావిద్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా, మాదకద్రవ్యాల ప్రభావం గురించి అవగాహన కల్పించడానికి వాల్ పోస్టర్లు అంటించబడ్డాయి. ట్రాఫిక్ సీఐ డికే జావిద్ మాట్లాడుతూ, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమని కొనియాడారు. యువత మాదకద్రవ్యాలపై అధికంగా ఆధారపడు తున్నారన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగితే సమ్మతిత పోలీస్ స్టేషన్లకు సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం ప్రతాప్ రెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు జూటూరు విజయ్ కుమార్, వసంత్, మాలకొండయ్య, సంపత్, అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటిన వైసిపి నేతలు..అడ్డుకున్న టీడిపి నేతలు

విశాలాంధ్ర-సంబేపల్లి : శనివారం రోజు సంభేపల్లి మండలం, రెడ్డివారిపల్లె గ్రామం లో జాతీయ రహదారి ప్రక్కనే దాదాపుగా 100 కోట్ల విలువ చేసే 30 ఎకరాల ప్రభుత్వ భూమినీ వైసిపినేతలు కబ్జా చేశారు, వివరాల్లోకి వెళితే మండలంలోని రెడ్డివారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జాతీయరహదారి పక్కనే మండల వైసిపి నాయకులు ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూమినీ అక్రమించుకోవడం జరిగింది సర్వే నెంబర్లు 1253,1254,1255,1256,1257, దాదాపుగా 30 ఎకరాల్లో 15.45 ఎకరాల డికేటి బూమి,14.55 ఎకరాల ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వము లో ఆక్రమించి చుట్టూ కంచెను ఏర్పాటు చేశారు.శనివారం మండల రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు వైసీపీ వాళ్లు భూమిలో దౌర్జన్యంగా మొక్కలు నాటే కార్యక్రమం ను వెంటనే నిలిపివేయడం జరిగింది దీనితో పాటు విద్యుత్ కనెక్షన్లు తొలగించడం జరిగింది ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దీని మిద పూర్తి విచారణ చేపట్టి ఇంత మొత్తం లో ప్రభుత్వ భూమి ఒకే వ్యక్తి దగ్గర ఉండడం ఈ భూమి ఏ విధముగా ఆక్రమణ దారులకు సంక్రమించిదో దినిమిద చర్యలు తీసుకుంటాం అని అలాగే ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉంటే అక్కడ బోర్డులు ఏర్పాటు చేస్తాంఅని ప్రభుత్వ భూములను రక్షణ తన మొదటి కర్తవ్యం అని అన్నారు భవిష్యత్ లో ఎవరైన ఇలాంటి చర్యలకు పాల్పడితే వారి మిథ క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని వారు అన్నారు.

క్రీడా పోటీలలో విజ్ డమ్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గవర్నమెంట్ హైస్కూల్ క్రీడా మైదానంలో ఈనెల 12,13 న రెండు రోజుల పాటు హోరాహోరీగా జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలలో విజ్ డమ్ సిబిఎస్ఇ విద్యార్దులు ప్రభంజనం సృష్టించారు. అండర్ 14 బాలికల ఖోఖో విభాగంలో హిమ,వర్షిత,వేదవర్షిణి, వర్షిత, శ్రీసాయి, సునయన, మోక్షిత, యామినిల,అండర్ 17 బాలుర ఖోఖో విభాగంలో గుణచరణ్, కుష్వంత్, కుశాల్, సిద్దార్ద్,రిషి, సమీర్, శేఖర్, పృధ్వీష్, జస్వంత్ ప్రథమ స్థానం, అండర్ 17 బాలికల విభాగంలో విహరిక, మధులత, యజ్ఞక,మానస,హరిణి జట్టు ద్వితీయ స్థానం సాదించారు. అండర్ 17 బ్యాడ్మింటన్ బాలుర విభాగంలో రాహుల్, పురుషోత్తం జట్టు ప్రథమ స్థానం సాదించారు. నియోవర్గ కబడ్డీ జట్టుకు విష్ణు, దీక్షిత్ యోగేంద్ర ఎంపికైనట్లు విజ్ డమ్ విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ టి.ప్రదీప్ తెలిపారు. విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మిన్ డైరెక్టర్ టి మదన్ మోహన్, ప్రిన్సిపాల్ టి ప్రియాంక పాల్గొన్నారు.

బలిజ విద్యాసంస్థల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర -రాజంపేట: తిరుపతిలో జరిగిన బలిజ విద్యాసంస్థల ఆత్మీయ సమావేశానికి బలిజ విద్యాసంస్థల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగిందని గీతాంజలి విద్యాసంస్థల అధినేత సంభావు వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం డాక్టర్ సి. రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి బాలసుబ్రమణ్యంలు పాల్గొన్నారన్నారు. ఈ సమావేశం తిరుపతిలోని రినెస్ట్ హెూటల్ లో జరిగిన బలిజ విద్యాసంస్థల ఆత్మీయ సమావేశంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారం 2024 కు గాను మన బలిజ ఉపాధ్యాయులకు జనసేన పార్టీ శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులుచే సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర స్కూల్ కరస్పాండెంట్ రవీంద్ర,గాయత్రి స్కూల్ కస్పాండెంట్ హరి ప్రసాద్, అన్నమయ్య జిల్లా జనసేన పార్టీ యువ నాయకుడు అబ్బీగారి గోపాల్, వివిధ విద్యసంస్థల అధినేతలు,బలిజ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చీరల పంపిణీ

విశాలాంధ్ర - చెన్నూరు : విజయవాడలోని రాజీవ్ నగర్ వరద బాధితులకు మండలంలోని కొక్కరాయపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత చీరలు పంపిణీ చేశారని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ చెన్నూరు మండల ప్రధాన కార్యదర్శి వీరనారాయణ తెలిపారు. ఇలాంటి సేవాభావాలు కలిగి ఉండడం కూడా గొప్ప విషయమని ఇలాంటి వారిని మనం కూడా ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయురాలిని అభినందించారు.